జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 25 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 5



## నవమికి భద్రాద్రి రామయ్య ఆదాయం రూ.2.69కోట్లు



**భద్రాచలం, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి ఉత్సవాలకు సంబంధించి ఈ ఏడాది రూ.2,69,09,390 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో రమాదేవి గురువారం తెలిపారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సెక్టార్ టికెట్లకు సంబంధించి రూ.1,32,83,000, పరోక్ష సేవకు సంబంధించి రూ.5వేల చొప్పున 69 ఆన్లైన్ బుకింగ్ కు సంబంధించి రూ.3,45000, రూ.1116 చొప్పున 450 బుకింగ్కు రూ.5,02,200, అంతరాలయ అర్చన సేవ పోస్టల్ 2702 బుకింగ్కు సంబంధించి రూ.8,78,150, తలంబ్రాలు(26,569 ప్యాకెట్లు) బుకింగ్కు రూ.6,64,225, తలంబ్రాలు కార్గో(1,64,368 ప్యాకెట్లు) బుకింగ్కు రూ.41,09,200, తలంబ్రాలు టెంపుల్ వెబ్సైట్ 20,270 ప్యాకెట్లు రూ.5,06,750, తలంబ్రాలు ప్రచారశాఖ నుంచి 55,482 ప్యాకెట్లకు సంబంధించి రూ.13,87,050, ప్రసాదాలకు సంబంధించి లడ్డూ 100 కిలోలు రూ.49,07,775, మహాలడ్డూ 400 కిలోలు రూ.2,89,000, పులిహోర 100 కిలోలు రూ.30వేలు, చక్కెరపొంగళి 100 కిలోలు రూ.4140, బెల్లం రవ్వకేసరి 100 కిలోలు రూ.2900 మొత్తంగా శ్రీరామనవమికి భక్తుల నుంచి ఆదాయం రూ.2,69,09,390 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో రమాదేవి తెలిపారు.



# ఎండలతో... జర పైలం..!

2లో..

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- దంచికొడుతున్న ఎండలు
- అల్లాడిపోతున్న జనం!
- ఉపశమనం కొరకు నానా తంటాలు
- వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి
- వడదెబ్బ నుంచి రక్షణ అనివార్యం

తెలంగాణాలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఉదయం 11 దాటిదంటే కాలు తీసి బయట పెట్టాలంటే జనాలు జంకుతున్నారు. అంతలా భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఈ తరుణంలో వేసవిలోని ఎండల నుంచి తగిన జాగ్రత్తలు తప్పనిసరి అంటూ ఆరోగ్య శాఖ ఓ వైపు హెచ్చరికలు చేస్తుండగా మరో వైపు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే మొదటికే మోసం వస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేసుకునే దుస్తుల నుంచి తీసుకునే ఆహారం వరకు అన్ని రకాలుగా జాగ్రత్తలు పాటించి ఈ వేసవి నుంచి ఉపశమనం పొందాలని సూచిస్తున్నారు. ఇక వడదెబ్బ తగిలితే నిపుణుల సూచనలతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని లేకుంటే ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



## నూనె గింజల సాగును ప్రోత్సహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** జిల్లాలో నూనె గింజల సాగును ప్రోత్సహించి సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నూనె గింజల మిషన్ జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 –26 ఆర్థిక సంవత్సరంలో నూనె గింజలు అయినటువంటి వేరుశనగ, సన్ఫ్లవర్, నువ్వులు తదితర సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచి అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నూనె గింజల సాగును పెంచడం ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. నూనె గింజల సాగును ఇతర పంటల సాగుతో మార్పిడి చేయటం ద్వారా భూమి సారవంతం చేయవచ్చు దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇతర పంటలతో పోలిస్తే నూనె గింజల సాగులో నీరు, ఎరువులు

మిగతా 2 లో...

## రక్తదానం ప్రాణదానంతో సమానం

- -భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**భద్రాచలం, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చని, ప్రతిఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. సికిల్సెల్ ఎనీమియాతో బాధపడుతున్న టి.సంపత్, జి.ఇందు, ఎన్.శివకుమారి, క్రాంతికిరణ్ కు ఆయన సంస్థ తరపున బట్టలు, పోషకాహారం అందించారు. అనంతరం సంస్థ కోఆర్డినేటర్ ఎస్ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఏజెన్సీలో సికిల్సెల్ ఎనిమీయా, తలసేమియా ఎక్కువగా ఉందని, 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన ఆవశ్యకత కొందరికి ఉందని రక్తదాన శిబిరాలను రెగ్యులర్గా నిర్వహించేలా సహకారం అందించాలని ఏఎస్పీకి సూచించగా ఆయన సముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పన సిద్ధులు, చంద్రప్రసాద్, అబ్రహం, సూర్యనారాయణ, రాజారెడ్డి, పల్లంటి దేశప్ప, భానుప్రసాద్, భూపతిరావు, ఆదినారాయణలు పాల్గొన్నారు.

## 7 కిలోల గంజాయి పట్టివేత

- ఇద్దరు అరెస్టు, బజాజ్ పల్సర్ స్వాధీనం



**భద్రాచలం, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** ఆంధ్రపదేశ్–ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా పల్సర్ బైక్ పై అక్రమంగా తరలిస్తున్న ఏడు కిలోల గంజాయిని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న అందిన సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బృందం భద్రాచలం కూనవరం రోడ్డులో తనిఖీలు చేపట్టారు. గంజాయిని పల్సర్ వాహనంపై తరలిస్తుండగా వారిని పట్టుకుని తనిఖీ చేయగా ఏడు కిలోలు గంజాయి ఉన్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని పల్సర్ బైక్, గంజాయి, ఒక మొబైల్ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.3.5లక్షలు ఉంటుందని తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్ టాస్కోఫ్ఫర్స్ ఎస్సై గౌతమ్, సిబ్బంది హబీబ్ పాషా , వెంకట నారాయణ, గురవయ్య, శ్రావణి, పార్థసారధి, రమేష్ లు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య




**ఇల్లందు, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:** ఉగ్ధాఘర్ జమ్మూ కాశ్మీర్ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ నాయకులు అన్నారు. గురువారం ఆధ్వర్యంలో స్థానిక జగదాంబ సెంటర్ నుంచి ఆమ్ బజార్ మీదుగా బుగ్గ వాగు బ్రిడ్జి వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన 27 కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్ర మూకల దాడులను ఖండించాలని, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, మతం పేరుతో దాడులకు పాల్పడే ఉగ్రవాదులను ఉపేక్షించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, శ్రీ హరిహర క్షేత్రం ఆలయ కమిటీ డైరెక్టర్ కండె రమేష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్స్ వ్యామసాని జనార్ధన్, జొన్నల ఉపేందర్ నాథ్ గుప్తా, ఇల్లందు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ లీగల్ అడ్వైజర్ తాటిపల్లి సుబ్బారావు, ఆర్యవైశ్య సభ్యులు డా. అర్వపల్లి రేవంత్, కటకం బాలకృష్ణ, గౌరిశెట్టి నగేష్, గౌరీశెట్టి కృష్ణ, ఎస్.ఎస్ శ్యామ్, నాగమళ్ల జయశంకర్, సాయి ఫ్యాన్సీ నరసింహారావు, యువజన నాయకుడు తల్లాడ సాయి కుమార్, జంగాల హరీష్, జంగాల శ్రీకాంత్, ఎలుగురి మల్లికార్జున్, పుల్లకండ సుబ్బారావు, అర్వపల్లి రాజేష్, కటకం ప్రసాద్, దివ్వెల సత్యం, లగడపాటి సత్యనారాయణ, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గుల...పిరికిపంద చర్య

▪ **మానవత్వం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.. అనుష..ప్రిన్సిపల్ అవేర్ వ్యవసాయ డిప్లమా కళాశాల**




**అశ్వారావుపేట, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడి దుర్మార్గుల పిరికిపంద చర్యని మానవత్వంపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అవేర్ డిప్లమా కళాశాల ప్రిన్సిపాల్ అనూష అన్నారు. అవేర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సిబ్బంది పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అనుష మాట్లాడుతూ భారతదేశం ఒక జాతిగా ఉన్నతమైన విలువలపై నిలబడి ఉందని ,జాతి సమైక్యత, సౌభ్రాతృత్వమేదేశ ఆత్మని , ఉగ్రవాదులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈ దేశాన్ని వంచించలేరన్నారు. మానవత్వంపై జరిగిన ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నాని, ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేఇస్తున్నామని, ఇది మానవతా విలువలపై ఓ నేరమని ,కేవలం ఒక ప్రాంతం లేదా మతాన్ని టార్గెట్ చేయడం కాదని, ఇది భారతదేశ సమైక్యతపై దాడి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అవేర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నూనె గింజల సాగును ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి... )

వాడటం తక్కువ మోతాదులో ఉంటుంద ని దీని ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. నూనె గింజల సాగు వ్యయం తక్కువ ఉండటంతో పాటు, చీడ పీడల బెడద తక్కువగా ఉంటుందని కావున నూనె గింజల సాగు అన్నదాతలకు అన్ని విధాలుగా లాభదాయకమని, పంటల మార్పిడి కింద అందరూ ఈ పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమాసం వేషంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, కెవికె శాస్త్రవేత్త నారాయణమ్మ,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎండలతో... జర పైలం..!

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- దంచికొడుతున్న ఎండలు
- అల్లాడిపోతున్న జనం!
- ఉపశమనం కొరకు నానా తంటాలు
- వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి
- వడదెబ్బ నుంచి రక్షణ అనివార్యం

**తెలంగాణాలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఉదయం 11 దాటిదంటే కాలు తీసి బయట పెట్టాలంటే జనాలు జంకుతున్నారు. అంతలా భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఈ తరుణంలో వేసవిలోని ఎండల నుంచి తగిన జాగ్రత్తలు తప్పనిసరి అంటూ ఆరోగ్య శాఖ ఓ వైపు హెచ్చరికలు చేస్తుండగా మరో వైపు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేకుంటే మొదటికే మోసం వస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేసుకునే దుస్తుల నుంచి తీసుకునే ఆహారం వరకు అన్ని రకాలుగా జాగ్రత్తలు పాటించి ఈ వేసవి నుంచి ఉపశమనం పొందాలని సూచిస్తున్నారు. ఇక వడదెబ్బ తగిలితే నిపుణుల సూచనలతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని లేకుంటే ప్రాణానికి ముప్ప వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.**

### అల్లాడుతున్న జనం

ఉదయం 8 గంటల నుండే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. మధ్యాహ్నం 12 గంటలకే రోడ్లు పూర్తిగా నిర్మానుష్యంగా మారుతున్నాయి. దంచికొడుతున్న ఎండలకు తోడు ఉక్క పోత, వేడి గాలులు కూడా తోడవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈనేపథ్యంలోనే రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సైతం తప్పని పరిస్థితుల్లో మాత్రమే ఉదయం 11:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావాలని లేని పరిస్థితుల్లో ఇంటి పట్టునే ఉండాలని సూచిస్తుంది. ఇక వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ సూచించడం జరుగుతుంది.

### వేసవి నుంచి ఉపశమనం కోసం జనాల తంటాలు

దంచికొడుతున్న ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు జనాలు నానా తంటాలు పడుతున్నారు. ఇంటి పట్టునే ఉండేందుకు వీలైనంత వరకు ప్రయత్నిస్తున్నారు. పగటి పూట ఏసీలు, కూలర్లు వాడడం ద్వారా శరీరాన్ని చల్ల బర్చుకునేందుకు తాపత్రయ పడుతున్నారు. ఇక ఫ్రిజ్ ల కొనుగోళ్లు, ఏసీల అమ్మకాలు పెరిగాయి. సామాన్యుడు మట్టి కుండల కొనుగోళ్లపై ఎక్కువ మక్కువ చూపుతున్నారు. ఇక తీసుకునే ఆహారంలో కూడా జాగ్రత్తలు పాటిస్తున్నారు. ఎక్కువగా నీటి శాతం ఉండే కూరగాయలను వండుకునేందుకు ఇష్టపడుతున్నారు. ఆహారం కంటే ఎక్కువగా నీరు, పానీయాలు, జ్యూస్ లపై మక్కువ పెంచుకుంటున్నారు.

### లక్షణాలు గుర్తించి వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ఇక వేసవిలో ఎక్కువగా వినిపించే మాట వడదెబ్బ. వడదెబ్బ నుంచి మనల్ని మనం రక్షించుకునేందుకు సంసిద్ధంగా ఉండాలి. లక్షణాలు గుర్తించి వెంటనే అప్రమత్తమైతే ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చు. వడదెబ్బ లక్షణాలు ముఖ్యంగా చెమట



పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, శరీరం వణుకు పుట్టడం, మగత నిద్ర లేదా కలవరింపులు, ఫైట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితికి చేరుకోవడం వంటి లక్షణాలు రోగి శరీరంలో కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు గమనించి సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడలోకి తీసుకొచ్చి శరీర ఉష్ణోగ్రత చల్లబడేలా చూడడం చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం అంతా తుడ్చాలి. చల్లని గాలి తగిలేలా ఫ్యాన్ లేదా చెట్ల కింద కూర్చోబెట్టాలి. ఉప్పు కలిపిన మజ్జిగ కానీ చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణం పట్టించడం లేదా ఓరల్ రి హైడ్రెషన్ ద్రావణం (ఓఆర్ఎస్) తాగించాలి. వడదెబ్బ తగిలి అపస్మారకంగా ఉన్న రోగికి ఎట్టి పరిస్థితుల్లో నీరు తాగ్గించవద్దు. వీలైనంత త్వరగా దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాలి.

## వేసవిలో తగు జాగ్రత్తలు తప్పనిసరి

▪ **డా.రవి బాబు, డిసిహెచ్ఎస్, భద్రాద్రి కొత్తగూడెం**



వేసవిలో ఎండ నుంచి ఉపశమనం పొందాలంటే తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు బయటకు పోకపోవడమే ఉత్తమం. వేసవిలో కాటన్ దుస్తులతో పాటు తలగడ ధరించడం మంచిది. కళ్ళజోడు తప్పనిసరిగా వాడాలి. బయటకు వెళ్లే సమయంలో గొడుగు తీసుకెళ్లాలి. శరీర ఉష్ణోగ్రతలు పెరగకుండా ఎక్కువగా లిక్విడ్ తీసుకోవాలి. పండ్ల రసాలతో పాటు మజ్జిగ తీసుకోవడం మంచిది. వడదెబ్బ తగిలితే వెంటనే రోగి శరీరాన్ని చల్ల బరచాలి. ఇందుకోసం రోగిని నీడకు తీసుకెళ్లి తడిబట్టతో శరీరాన్ని తుడిచి సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

# మంచినీరు, డ్రైనేజీ సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తాం

- అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు ఇవ్వాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్
- సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలు, కుండలతో నిరసన






**కొత్తగూడెం, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో మంచినీరు, డ్రైనేజీ, కోతుల, కుక్కల బెడద వంటి స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ హెచ్చరించారు. మున్సిపాలిటీలో కిన్నెరసాని మంచినీరు ప్రతిరోజు విడుదల చేయాలని, ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని, వార్డుల్లో డ్రైనేజీలు శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక సింగరేణి హెడ్ ఆఫీస్ పార్కు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలు కుండలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో సిపిఎం సర్వే నిర్వహించిందని ఇందులో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్ళ సమస్యతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కిన్నెరసాని నీరు 15 రోజులకు ఒకసారి చుట్టం చూపున రావడంతో ఒక కిలోమీటర్ దూరం వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. వేసవికాలం వచ్చి ప్రజలు మంచినీళ్ల కోసం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని రకాల అర్హతలు ఉండి కొత్త పెన్షన్లకు దరఖాస్తులు చేసుకుంటే నేటికీ దరఖాస్తులు మంజూరు చేయకుండా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆయన ఆరోపించారు. కోతులు కుక్కల బెడద నుండి ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటే అవి కరిచి గాయాల పాలవుతున్న మున్సిపల్ అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని ఆయన విమర్శించారు. మున్సిపల్ అధికారులకు ఇంటి పన్నులు వసూలు చేసి ఖజానా నింపుకోవడంలో ఉన్న ధ్యాస మున్సిపాలిటీ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. గృహజ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి కూడా జీరో కరెంట్ బిల్లు రావడం లేదని దీనినీ అధికారులు పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో ప్రజల దగ్గర దరఖాస్తులు తీసుకొని వార్డు సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశారని కానీ నేటికీ లబ్ధిదారులను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు. అధికారులు రహస్యంగా లబ్ధిదారులు ఎంపిక చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అర్హులకు ఇల్లు కేటాయించుకున్న అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరిక చేశారు వార్డు సభల ద్వారానే లబ్ధిదారులు ఎంపిక జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన క్రమబద్ధీకరణ పట్టాల సమస్య పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ తమ రాజకీయ అధికారం కోసం ప్రచార కార్యక్రమంగా ఉపయోగించుకుంటున్నారు తప్ప చిత్తశుద్ధితో పట్టాల పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు క్రమబద్ధీకరణ పట్టాలు లేకపోవడం వలన ప్రభుత్వం పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిబంధన వలన ఇందిరమ్మ ఇంటి పథకానికి దూరం అవుతున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

**స్పందించిన మున్సిపల్ అధికారులు...**

సుమారు రెండు గంటల పాటు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడంతో మున్సిపల్ డిఈ శ్రీనివాస్, మేనేజర్ ప్రసాద్ లు ధర్నా వద్దకు వచ్చి ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు తీసుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కిన్నెరసాని మంచినీటి సమస్య వారం రోజుల్లో పరిష్కారం చేసి ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్లు గృహ జ్యోతి సమస్యను వ్యక్తుల వారీగా పరిశీలన చేసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తమ పరిధిలో లేకపోతే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరన్న, సందుకూరి లక్ష్మి , నందిపాటి రమేష్, టౌన్ కమిటీ సభ్యులు జునుమాల నగేష్, ఆలేటి శ్రీను, నాగకృష్ణ ,సీనియర్ నాయకులు కే హెచ్ ప్రసాద్, ఎన్ఎస్ రాజు, కొలిపాక వెంకటేశ్వర్లు, నాయకులు ముతేష్, శివ,గిరి,రమ,రామ్,చరణ్,సాహెబి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ పహాల్గం లో జరిగిన ఉగ్రవాద దాడులను ఖండించండి

- సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవా దుల దాడిని ఖండించాలని కోరుతూ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు మాట్లాడుతూ కాశ్మీర్లో ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైన చర్యని దీన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఉగ్రవాద దాడిలో కాశ్మీర్ లోని పర్యాటకులు 27 మంది మృతి చెందారని మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. మతం పేరుతో ఉగ్రవాద దాడులకు పాల్పడే వారిని క్షమించరాదని కఠినంగా శిక్షించాలని అన్నారు. జరిగిన సంఘటనకు కొంతమంది మతోన్మాదులు మతం రంగు పులిమి ప్రజల మధ్య ఐక్యతను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఉగ్రవాదులను అడ్డుకొని తమ ప్రాణాలను అర్పించిన యువకుడు ముస్లిం అని చనిపోయిన వారిలో హిందువులతోపాటు క్రైస్తవులు ముస్లింలు కూడా ఉన్నారని వారందరూ భారతీయులు అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలని అన్నారు. ఏ మత ఉన్మాదమైన దేశానికి ప్రపంచానికి ప్రమాదమని వారు పేర్కొన్నారు.. సంఘటన జరిగిన ప్రాంతంలో మిలటరీ బలగాలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. కేంద్ర నిఘా సంస్థలు ఉగ్రవాద దాడులు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించిన ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం సరైనది కాదు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కోరాడ శ్రీనివాస్ కనక శ్రీ,స్.డి ఫిరోజ్, డి రాఘవయ్య, సిహెచ్ మాధవరావు, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ 25 వ రజతోత్సవ సభ విజయవంతం చేయండి



**లక్ష్మీదేవి పల్లి, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం బి.ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు ఏప్రిల్ 27 ఆదివారం నాడు జరగబోయే బి ఆర్ ఎస్ 25వ రజతోత్సవ సభకు లక్ష్మీదేపల్లి మండలం నుండి కార్యకర్తలందరూ తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలో కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వరంగల్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రజతోత్సవ మహా సభకు వేలాదిగా జనం తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దుఘర్ ఛైర్మెన్ అన్వర్ పాషా, ఆత్మకమిటీ మాజీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మాజీసర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, కనకరాజు, కోళ్ల మోహన్, టీ టైప్స్ మునీర్, రాజవరపు మురళి, బద్రు, బాలు, రాధాకృష్ణ, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చెర్ర వెంకన్న, శ్రీకాంత్ నాయక్, పెంచాల సంపత్, బాలకృష్ణ, సురేష్, లావుడియా వెంకటేష్, తరాల దాము, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడ్య ప్రసాద్, హోలీతండ రాజు, ఎదురుగడ్డ సురేష్, మెరుపు రమేష్, మెకానిక్ సురేష్, శ్రీను, పొగాకు వెంకటేశ్వర్లు రేగళ్ల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస దరఖాస్తు సేకరణ ముగిసిన గడువు




**పాల్వంచ, ఏప్రిల్ 24,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండలం ప్రజా పరిషత్ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు గడువు గురువారం తో ముగిసింది. దరఖాస్తు సేకరణ గురువారం నాటితో ముగిసింది. పాల్వంచ మండల పరిధి అదనపు ఇన్చార్జ్ ఎంపీడీవో సుధాలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం అభ్యర్థులు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తులు 3550 ఉండగా.సుమారు 2500 దరఖాస్తులు అందినవి అని తెలిపారు. అదేవిధంగా అందిన దరఖాస్తును ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిని పరిశీలించి అభ్యర్థులను ఎంపిక చేస్తాం తెలిపారు.

# పహల్గాం ఉగ్రదాడికి కేంద్రం బాధ్యత వహించాలి

- దోషులను కఠినంగా శిక్షించాలి
- మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ.యాకూబ్ పాషా



**పాల్వంచ, ఏప్రిల్ 24,ప్రజా జ్యోతి:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం సమీ పంలో యాత్రికులపై ఉగ్రవాదులు చేసిన దాడిలో చనిపోయిన కుటుం బాలకు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ,ఈ దాడులకు పాల్పడిన దోషులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ... ఇంటెలిజెన్స్ విభాగా ల నిర్లక్ష్యం కార ణంగానే గతంలో పుల్వామా నేడు పహల్గాం దాడులు జరిగాయన్నారు. ఈ దాడులకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలన్నారు. ఈ ఘటనలో మరణించిన 26 మందిలో హిందూ–ము స్లింలతో పాటు అన్ని కులాల వారు ఉన్నారని, బీజేపీ అధికార సోషల్ మీడి యా మాత్రం ముస్లింలను టార్గెట్ చేస్తూ హింసని ప్రేరేపించేలా పోస్టులను పెడుతూ,ముస్లింల మీద ద్వేషాన్ని రెచ్చగొట్టేలా హిందువులనే లక్ష్యం చేసు కొని ఈ దాడులు జరిగాయని అనడం బాధకరమని అన్నారు. ఈ దాడులు ఉగ్రవాదులు హిందూ –ముస్లిం అనే బేధ భావం లేకుండా కాల్పులు జరిపా రని చెప్పారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడి సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా అనే ముస్లిం ప్రాణాలను కోల్పోయాడనే విషయాన్ని గుర్తు చేశారు.ఈ దాడులను యావత్ భారత సమాజం తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

## అంగవైకల్య కుటుంబానికి చేయూత ఆపన్న హస్తం



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** పుట్టుకతో అంగవైకల్యంతో బాధ పడుతున్న దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పెద్ద బండి రేవు గ్రామానికి చెందిన సోయం రాము అనే వికలాంగుడికి గురువారం బుర్గంపాడు మండలం మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయంతో ఆపన్న హస్తం అందించారు. అంగవైకల్యంతో బాధ పడుతున్న రాము తల్లి సావిత్రి అనారోగ్యంతో మరణించి తండ్రి సత్యం కరోనా సమయంలో మరణించడంతో తొడబుట్టిన అక్క సమ్మక్క అన్ని తానే ఆలనా పాలన చూసుకుంటుందని అలాంటి కుటుంబం కేవలం అంగ వైకల్యంతో బాధపడుతున్న రాము కు నెల నెల వచ్చే పింఛన్ పైనే జీవనం సాగిస్తుండగా ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో చేయూత ట్రస్ట్ దృష్టికి రాగానే రూ.8000 ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ,చేయూత ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి , గ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గాది నర్సిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి,అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

- రూ.1లక్ష విరాళం అందించిన తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** బూర్గంపహాడ్ మండలం ఇరవెండిలో నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠ, ముత్యాలమ్మతల్లి, అభయాంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగవైభవంగా కొనసాగుతుంది. తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల నిమిత్తం రూ.లక్ష విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. తమ కుమారులు ప్రవాస భారతీయులు తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ సహకారంతో ఈ విరాళం అందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పంచాక్షరయ్యని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ విజయరేణుక దంపతులు, బూర్గంపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొర్సా లక్ష్మి, గ్రామ పెద్దలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడిని ఖండించిన బీజేపీ

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** భద్రాచల పట్టణ భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో, కాశ్మీర్ లో టెర్రరిస్టుల జరిపిన ఉగ్రదాడిని ఖండిస్తూ అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో 27 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు రామ్మోహనరావు, ముక్కెర కోటేశ్వరి, బోడ సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు మునిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, లక్ష్మణ్, ఘట్టం శ్రీహరి, ఉపేందర్, చెల్లుబోయిన వెంకన్న, చంద్రశేఖర్,వెంకటేశ్వరరావు,తలసాని శ్రీనివాస్,కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ లు కార్మిక హక్కులకు ఉరితాళ్ళు

- అమలును అడ్డుకునేందుకే మే 20న సార్వత్రిక సమ్మె
- సిఐటియు జిల్లా అధ్యక్షులు కే. బ్రహ్మాచారి



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులకు ఉరితాళ్ళువంటివని వాటి అమలును అడ్డుకునేందుకే మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఈ సమ్మెను అన్ని రంగాలలో విజయవంతం చేయాలని సిఐటియు జిల్లాఅధ్యక్షులు కె.బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. సిఐటియు కార్యాలయంలో సిఐటియు పట్టణ11వ మహాసభ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను లేబర్ కోడ్ ల అమలు ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం బలహీనపరుస్తుందని విమర్శించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలలో కార్మికులకు అనుకూలంగా ఉన్న అనేక అంశాలను నూతనంగా తెచ్చిన లేబర్ కోడ్ లో కేంద్ర ప్రభుత్వం తొలగించిందని పేర్కొన్నారు. శ్రమ దోపిడీని తీవ్రతరం చేయడం, యాజమాన్యాలకు లాభాలు సమకూర్చి పెట్టడం, కార్మిక హక్కులను బలహీనపరచటమే లేబర్ కోడుల సారాంశంగా ఉందని కార్మిక సంఘాల నేతలు విమర్శించారు.లేబర్ కోడులు అమల్లోకి రాకముందే దేశంలోని బడా కార్పొరేట్ కంపెనీల అధినేతలు వారానికి 90 గంటలు పని ఉండాలని ప్రభుత్వం మీద ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. పని గంటల పెంపు కార్మికులను మరింత దోపిడీకి ,అణిచివేతకు గురి చేస్తుందని ,మనిషిజీవనవిధానాన్నిదెబ్బతీస్తిందనిఅన్నారు.ఇది దేశం యొక్క ప్రగతికి తీవ్ర ఆటంకంగా మారుతుందని కార్మిక నేతలు పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో విడుదల చేసిన ఆర్థిక నివేదిక ప్రకారం దేశంలో కార్మికుల యొక్క నిజ వేతనాలు తగ్గిపోయాయని, ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని నివేదిక తేట తెల్లం చేసిందని తెలిపారు. వేతన భద్రత, ఉద్యోగ భద్రత ,సామాజిక భద్రత కోసం సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని ,అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయాలని, కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. సంఘటిత అసంఘటిత రంగంలో సమ్మెను విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. సమ్మెకు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ప్రత్యక్ష మద్దతు ఉందని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఫెడరేషన్లు సమ్మెలో ప్రత్యక్ష భాగస్వామ్యంగా ఉన్నాయని తెలిపారు .నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో జాతి సంపద మొత్తాన్ని కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు ప్రకృతి వనరులు, ప్రభుత్వ రంగం కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని దీన్ని ప్రతిఘటించేందుకే సార్వత్రిక సమ్మె చేస్తున్నామని సంఘాలు ప్రకటించాయి .ప్రభుత్వ రంగం బలహీన పడితే సామాజిక న్యాయానికి తూట్లు పడతాయని బలహీనవర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కనుమరుగవుతాయని నేతల పేర్కొన్నారు. ఈ మహాసభలో పట్టణ నాయకులు గడ్డం స్వామి సంతోష్ అప్పారి రాము, ప్రతాప్ ఎం వి ఎస్ ఎస్ నారాయణ, రత్నం గుమ్మడి నాగరాజు, రమాదేవి రమణ,జాకీ,వేణు,చంటి,శ్రీను రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజియం వద్ద తినుబండారాల స్టాల్స్ నిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలి

- ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్



**భద్రాచలం, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:** ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులు గిరిజన వంటకాలు చవిచూస్తారని స్టాల్స్ నిర్వాహకులు వాటి విషయంలో పరిశుభ్రతను పాటించి నాణ్యమైన ఆహార పదార్థాలు వారికి అందించేలా చూడాలని ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ నిర్వాహకులకు సూచించారు. గురువారం తన చాంబర్లో స్టాల్స్ నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. తినుబండారాల విషయమై నిర్వాహకులు పరిశుభ్రత పాటిస్తే మ్యూజియం సందర్శనకు వచ్చే వారు వాటిని ఎక్కువగా కొనుగోలు చేస్తారన్నారు. కుటుంబసభ్యులతో కలిసి తినడానికి వచ్చే వారి కోసం షాపు ఎదుట కూర్చునేలా ఏర్పాట్లు చేయాలని, తినుబండారులు తయారుచేసే వారు చేతులకు గ్లౌజులు, తలకు రక్షణ కవచాలు ధరించాలని, ఎంఆర్పీ ధరలకే వాటిని విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు ఉంటాయన్నారు. తినుబండారాలు కొనుగోలు చేసేందుకు వచ్చే వారిని మర్యాదపూర్వకంగా పలకరించాలని, స్టాల్స్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సమావేశంలో జేడీఎం హరికృష్ణ, గిరిజన స్టాల్స్ నిర్వాహకులు సుధారాణి, రాజేందర్, భూలక్ష్మి, దినేష్లు పాల్గొన్నారు.

## పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండించండి

- పాస్టర్స్ ఫెల్లోషిప్ ఆధ్వర్యంలో సంఘీభావం




**కొత్తగూడెం, ఏప్రిల్ 24, ప్రజా జ్యోతి :** పహల్గామ్ పర్యటనలో వున్న ప్రజలపై ఉగ్రవాదులు పోలీస్ డ్రెస్ లలో వచ్చి నిమిషాల వ్యవదిలోనే 27 మందిని అతి దారుణంగా తుపాకులతో కాల్చి చంపేసి పారిపోయారు. ఇందులో ఎక్కువ శాంతం హిందువులు ఒకరిద్దరు క్రైస్తవులు ఉన్నారు. మరణించిన కుటుంబాలను భారత ప్రభుత్వం ఆదుకోవాలని కొత్తగూడెం టౌన్ ఫెలోషిప్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ ఉగ్రవాద దాడిలో మరణించిన కుటుంబాలకు ఎక్సగ్రెషియా ప్రకటించాలని ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. భారత దేశం ఉగ్రవాదరహిత దేశంగా హిందూ , ముస్లిం , క్రిస్టియన్ అందరు సుఖ సంతోషాలతో దేశం లో శాంతి సమాధానం వర్ధిల్లాలి అని మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మృతుల కుటుంబాలను దేవుడు ఆదరించాలని ప్రార్థిస్తూ కొత్తగూడెం టౌన్ ఫెలోషిప్ నుండి ప్రెసిడెంట్ పాస్టర్. సమూయేల్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. విజయ్ కుమార్, సెక్రటరీ పాస్టర్ నాని మోజెస్, ట్రెజరర్ పాస్టర్ జెర్మీయా ,సీనియర్ సేవకులు పాస్టర్. సమూయేల్ , పాస్టర్. నెహెమ్యా, పాస్టర్. వేణుగోపాల్, పాస్టర్. తిమోతి, పెన్షన్ సహోదరి సహోదరులు కలిసి ప్రార్థించి సంఘీభావం తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీలను, ఎస్టీలతో సమాన అభివృద్ధి చేయాలి తహసిల్దార్ కు వినతి



**టేకులపల్లి,ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:** షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో టేకులపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మండల తహసిల్దార్ నాగభవానికి వినతి పత్రం అందజేశారు. వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనకబడ్డ ఎస్సీ కులాలను కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఎస్టీలతో సమానంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడు తూ ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాలను హక్కులకు దూరం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుకున్న ఇంటిపైన తరతరాల సాగు భూములపైన ఎటువంటి హక్కులు అధికారాలు లేకుండా ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలను అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2019 స్థానిక ఎన్నికల్లో ఎస్సీ,బిసి కులాల స్థానిక రిజర్వేషన్లు తొలగించి రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా తీరని అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాలను అభివృద్ధికి దూరం చేయడానికి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం హక్కులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎనగంటి అర్జున్ రావు,అరుణోదయ జిల్లా కళాకారుడు మెంతెన కొండల్ రావు,రాసమల్ల నరసయ్య, సుందర్ పాల్,దేవరాజు,ఎనగంటి శ్రీనివాస్,కందే రాములు, కుంపటి బెంజరావ్, సరికొండ స్వామి, కత్తుల వెంకన్న, కనకం శ్రీనివాస్, కుమ్మరి రవి తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో 75 వేల రూపాయలు విరాళం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:** భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న సాయిబాబా మందిరానికి గురువారం నాడు 75 వేల రూపాయలు విరాళాలు ఇద్దరు భక్తులు అందజేశారు. భద్రాచల వాస్తవ్యులు మల్లాది శారదా దేవి వారి కుమారుడు కోడలు మల్లాది రవీంద్రనాథ్, సుశీల బాబా ఆలయంలో జరుగు శాశ్వత అన్నదానానికి 50వేలరూపాయలు, మందరపు భాస్కర్ రావు సతీమణి బేబీ 25వేల రూపాయలు విరాళాన్ని ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ కు అందజేశారు. గురువారం ఉదయం బాబా వారికి అభిషేకం అర్చన హారతి జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేశా రు. ఆరోగ్యరీత్యా దాత గుడికి రాలేకపోవడంతో కమిటీ సభ్యులే వారి ఇంటికి వెళ్లి వారిని శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటో, ప్రసాదం అంద చేశారు. గురువారం ఆలయ కమిటీ దాతలు అందించిన విరాళాలతో వెయ్యి మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి



**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాకు అతీతంగా పారదర్శకంగా జరగాలని సిపిఎం పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి వాంకుడుత్ కోబ ల్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు ఏడాది కి 12000 వేల రూపాయలు లబ్దిదారుల అకౌంట్ లో వెంటనే జమ చేయాలని అన్నారు. మహా లక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు నెలకు 2500 రూపాయలు వెంటనే ఇవ్వాలన్నారు. యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేసి విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా గుర్తింపు కార్డులు వెంటనే పంపిణీ చేయాలి. చేయూత పథకం కింద వృద్ధులు, వితంతువులకు,4000 వేల,వికలాంగులకు 6000 వేల రూపాయలు ఇస్తామన్నా హామీ ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోతే ప్రభుత్వం పై పోరుకు సిద్ధమని హెచ్చరించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కష్టాలు తీర్చేది ఎన్నడూ అని ప్రశ్నించారు. ప్రజా పాలన ప్రభుత్వమని రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, మండల కమిటీ సభ్యులు వెంకన్న, వీరభద్రం, సురేష్, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు, రూ.6.50లక్షల నష్టపరిహారం

**భద్రాచలం, ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి ) :** చెల్లని చెక్కు కేసులో ఓ వ్యక్తికి భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ ఏడాది జైలుశిక్షతో పాటు రూ.6.50లక్షల నష్టపరిహారం విధిస్తూ గురువారం తీర్పుచెప్పారు. బూర్గంపహాడ్కు చెందిన ఆకుల లక్ష్మీనారాయణరెడ్డి వద్ద పాల్వంచ కేటీపీఎస్కు చెందిన సీనియర్ ఇంజనీర్ సరిగొమ్ముల యుగపతి చెక్కు హామీగా పెట్టి రూ.6.50లక్షలు అప్పు తీసుకున్నాడు. ఆ చెక్కు బ్యాంకులో వేయగా బౌన్స్ కావడంతో సదరు ఆకుల లక్ష్మినారాయణరెడ్డి కోర్టులో అతని తరపు న్యాయవాది ద్వారా కేసు వేశారు. సదరు కోర్టులో వాదనల అనంతరం ముద్దాయి యుగపతికి ఏడాది జైలుశిక్షతో పాటు రూ.6.50లక్షలు నష్టపరిహారం విధిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు. ఫిర్యాదుదారుడు తరఫున ప్రముఖ న్యాయవాది ముత్యాల కిషోర్ కేసును వాదించారు.

## ఇల్లందు మనుగడకు ఎలాంటి డోకా లేదు

- కార్మికుల పక్షాన నిలబడాలి
- ఐఎన్టియుసి సన్మానంలో ఎమ్మెల్యే కోరం





**ఇల్లందు, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి:** సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు ఏరియా మనుగడకు ఎలాంటి డోకా లేదని, కార్మిక సంఘ నాయకులు ఎల్లప్పుడూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ, వారి పక్షాన నిలబడాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. గురువారం స్థానిక జెకె కాలనీలోని ఐఎన్టియుసి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాడు స్వాతంత్ర సమయంలో అనేక త్యాగాలు చేసిందన్నారు. కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలను కాపాడుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. అయితే బిజెపి లాంటి పార్టీలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో అవమానకరంగా మాట్లాడిందని పేర్కొన్నారు. బిఆర్. అంబేద్కర్ లేకుంటే అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడే వారన్నారు. గత 10 సంవత్సరాలుగా దేశంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం ఏనాడు పేదల గురించి ఆలోచించలేదని, కేవలం పెట్టుబడిదారులకే పనిచేసిందని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సన్న బియ్యం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు, కార్మికులకు చేరవేయాల్సిన బాధ్యత ఐఎన్టియుసి నాయకులపై ఉందని తెలిపారు. గతంలో ఇల్లందు ఏరియాలోని స్ట్రట్ ఫిట్ మైన్ మూత పడే సమయంలో నాడు ప్రభుత్వంతో చర్చించి మూతపడకుండా కాపాడమన్నారు. ఇప్పుడు జెకె 5 ఓసి మూసివేసి ఎందుకు యాజమాన్యం సిద్ధమైన నేపథ్యంలో కార్మికులను ఇక్కడి నుంచి బదిలీ చేయకుండా నిలుపుదల చేశామని తెలిపారు. జెకె 5 ఓసి విస్తరణ పూసపల్లి ఓసి త్వరలో ప్రారంభం కానుందని పేర్కొన్నారు. కార్మికులందరూ ఇక్కడే ఉండే విధంగా చూస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఐఎన్టియుసి నాయకులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు.

## 29న ఆల్పెన్షనర్ల ధర్నాను జయప్రదం చేయండి : వెంకటేశ్వరరావు



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 24, ప్రజాజ్యోతి :** పెండింగ్లో ఉన్న ఐదు డీఏలను, పీఆర్సీ నివేదిక తెప్పించుకుని అమలు చేయాలని కోరుతూ ఈనెల 29న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ఆల్ పెన్షనర్లు చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు గురువారం పిలుపునిచ్చారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనందున దశలవారీగా చేయబోయే పోరాటంలో భాగంగా గత ఏడాది నవంబర్ 5,6 తేదీల్లో పెన్షన్ పేమెంట్ కార్యాలయాల వద్ద, నవంబర్ 19న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించి మెమోరాండం సమర్పించడంతో ఒక డీఏ విడుదలైందని, ప్రస్తుతం పెండింగ్లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, వృద్ధులైన పెన్షనర్ల ఇబ్బందులకు గురవుతున్నారని, అన్ని ఆసుపత్రుల్లో వారికి హెల్త్ కార్డులు వర్తింపచేయాలని, ఉద్యోగ విరమణ పొందిన వారికి ఏరియర్స్ విడుదల చేయాలని, ఇన్కంటాక్స్ మినహాయింపు ఇవ్వాలని తదితర అంశాలపై ధర్నా చేపట్టడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పెన్షనర్లందరూ డివిజన్ నుంచి తరలివెళ్లి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్వీ ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు సుబ్బయ్యచౌదరి, గౌరవ సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు, సంఘ ఉపాధ్యక్షుడు రాజబాబు, కార్యదర్శులు శివప్రసాద్, మురళీకృష్ణ, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు విష్ణు, మొలకల సుబ్రమణ్యం, ఐలయ్య, సుధాకరరెడ్డి, అక్కయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కారేపల్లి తండాలో బోనాలు



**టేకులపల్లి,ఏప్రిల్ 24,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలం బోడు గ్రామ పంచాయతీ కారేపల్లి తండా లో గురువారం ఘనంగా బొడ్రాయి ముత్యాలమ్మ, పోతురాజు గ్రామ దేవతల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఘనంగా బోనాలు జరుపుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ బోనాల వేడుకలకు గ్రామ మహిళలు బోనాలతో సాంప్రదాయ నృత్యాలతో వెళ్లి గ్రామదేవతలకు బోనాలు, నైవేద్యంలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.